ఇంతే ఇంతింతే.....ఇంతే ఇంతింతే......ఆలోచిస్తే అంతా ఇంతింతే ........

కన్ను ఇంతే.....కనుపాప ఇంతే.......లోకం లోతు చూడాలంతే ........

మొగ్గల్లోన కాసేది కాయో పండో, కనిపెట్టాలి ముందే ........

మబ్బుల్లోన దాగుంది చినుకో తూఫానో పసిగట్టాలి ముందే .....

మనుషుల్లో మంచోడెవరో ముంచేదెవరో మనసెట్టి చూడాలంతే .....

ఈ మట్టి లోని రత్నం చూడు.......బొగ్గులోని అగ్గిని చూడు ......

అన్నిటికన్నా నీలోని నిన్నే చూడు .........

అలా చూస్తే ఎదురే లేదంతే.........నువ్వలా చేస్తే తిరుగే లేదంతే ........

రాసి ఫలాలన్ని వచ్చును నీ వెంటే ..........

తొమ్మిది గ్రహాలన్ని పనులే మాని తిరుగును నీ చుట్టే) ........ఇంతే ఇంతింతే

గుడిసెల్లోని పేదలకి స్నేహితుడయ్యే చొరవుండాలి నీలో ......

మేడల్లోని అమ్మడికి ప్రేమికుడయ్యే పొగరుండాలి నీలో .......

దేశన్నే శోకం నుంచి చీకటి నుంచి రక్షించే సైనికుడవ్వాలి ......

నీ పనుల్లోను శ్రామికుడల్లే.....పగలురేయి కార్మికుడల్లే ......

సముద్రంలో నావికుడల్లే ముందుకు పోతుంటే .........

జనం మెచ్చే నాయకుడవుతావు........జగం మెచ్చే ఉత్తముడౌతవు ...

మనుషుల్లో దేవుడివౌతావు .........

ఈ భూమ్మీద అస్సలు సిస్సలు మానవు .........||ఇంతే ఇంతింతే..||



Contributed By: Pradeep Pj